నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 66 | మంగళవారం, 04 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల : 3/-

అంబులెన్సులను సిద్ధంగా ఉ






# జాబ్ పేరుతో యువతను మోసం చేశారు

## ..అది జాబ్ క్యాలెండర్ కాదు, జాబ్ లెస్ క్యాలెండర్

- హామీలు నెరవేర్చకపోవడంతో యువతలో ఆగ్రహం
- ఉద్యోగాలు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్న నిరుద్యోగులు
- ఇంత జరుగుతున్నా రాహుల్ గాంధీ ఎక్కడ?
- రేవంత్‌ను సీఎంగా పెట్టడమే క్రిమినల్ వేస్ట్
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**వాస్తవ తెలంగాణ** ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, జాబ్ క్యాలెండర్ పేరుతో తెలంగాణ యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ విడుదల చేసినది జాబ్ క్యాలెండర్ కాదని, 'జాబ్‌లెస్ క్యాలెండర్' అని విమర్శించారు. ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోకపోవడంతో నిరుద్యోగుల్లో తీవ్ర నిరాశ, ఆవేదన నెలకొందని అన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతలో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ఇదే మనస్తాపంతో కొందరు ఆత్మహత్యాయత్నాలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు.



### ఇంజినీర్లపై చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం..

సీఎం రేవంత్ రెడ్డి ఇంజినీర్లపై చేసిన వ్యాఖ్యలను కూడా కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర కీలకమని, హైదరాబాద్‌లో ఫ్లైఓవర్లు, సాగునీటి ప్రాజెక్టులు, కమాండ్ కంట్రోల్ సెంటర్ వంటి మౌలిక సదుపాయాల నిర్మాణం ఇంజినీర్ల కృషి ఫలితమేనని పేర్కొన్నారు. ఇంజినీర్లను కించపరిచే వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల పాలనలో చెప్పుకోదగ్గ స్థాయిలో కూడా ఉద్యోగ నియామకాలు జరగలేదని ఆరోపించిన కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల ఉద్యోగాల హామీ ఎప్పుడు అమలు చేస్తుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగాల భర్తీ అంశాన్ని బీఆర్ఎస్ తరఫున బలంగా లేవనెత్తుతామని తెలిపారు. చివరగా నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### అసమర్థ పాలనకు సూసైడ్ నోట్ చార్జిషీట్..

ఇటీవల ఉద్యోగ హామీలు అమలు చేయాలని కోరుతూ ఓ నిరుద్యోగ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనను ప్రస్తావించిన కేటీఆర్, ఆ యువకుడు రాసిన సూసైడ్ నోట్ ప్రభుత్వ అసమర్థ పాలనకు చార్జిషీట్ లాంటిదని వ్యాఖ్యానించారు. ఉద్యోగాలు రాక నిరాశలో ఉన్న యువత ఎలాంటి ఆత్మహత్యాయత్నాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేస్తూనే, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగాల భర్తీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో విద్యార్థుల సమస్యలపై స్పందించే రాహుల్ గాంధీ, తెలంగాణలో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నా, ఆత్మహత్యాయత్నాలకు పాల్పడుతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

# ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర



**బేగంపేట: వాస్తవ తెలంగాణ** సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అనుసూయ (సీతక్క) అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, ఈవో గుత్తా మనోహర్ రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ?ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం పలికారు. ?

**తొలి బంగారు బోనం సమర్పించిన మంత్రి పొన్నం**

అంతకుముందు ఉదయం 4.05 గంటలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి తొలి బంగారు బోనంతో పాటు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఆలయానికి ప్రముఖుల తాకిడి**

బోనాల జాతర సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, మల్లారెడ్డి, కాలేరు వెంకటేష్, మర్రి రాజశేఖర్ రెడ్డి, శ్రీ గణేష్, నవీన్ యాదవ్, సాంస్కృతిక సారథి చైర్మెన్ వెన్నెల, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ జాన్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ, సీపీ సజ్జనార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తదితరులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.



# తెలంగాణలో.. పెట్టుబడులు పెట్టండి

## మాతృభూమికి రుణం తీర్చుకోండి

- అమెరికాలో ప్రవాస భారతీయులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

తెలంగాణ అభివృద్ధిలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి మాతృభూమికి రుణం తీర్చుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని బాల్టిమోర్‌లో జరిగిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఏటీఏ) 19వ జాతీయ మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, తెలంగాణను ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలకు పోటీగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకెళ్తోందన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులను వేగంగా మంజూరు చేస్తూ పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తున్నామని భట్టి తెలిపారు. పరిశ్రమల స్థాపనతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని కోరారు. **వాస్తవ తెలంగాణ**

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా..

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్న ఆయన, మూసీ నది పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్, 36 రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు వేగంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని, ఈ విద్యా విప్లవంలోనూ ప్రవాసులు భాగస్వాములు కావాలని ఆహ్వానించారు. ప్రవాస భారతీయులు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి చట్టబద్ధ అధికారాలతో కూడిన ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. అలాగే, ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని వినియోగించుకుని ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎన్ఆర్ఐలకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు



# జోగినిలకు గుర్తింపు కార్డులు

- మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన



**వాస్తవ తెలంగాణ** లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించనున్నట్లు ప్రకటించారు. వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, భారీగా తరలివచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేశారని మంత్రి తెలిపారు. జోగినిలకు అధికారిక గుర్తింపు ఇవ్వాలన్న వారి విజ్ఞప్తిని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా, మున్సిపల్ ఎన్నికల్లో జోగినిలను కోఆప్షన్ సభ్యులుగా తీసుకునే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు. అమ్మవారికి సేవ చేసే వారికి మరింత గౌరవం, గుర్తింపు కల్పించేలా సంబంధిత శాఖలతో చర్చించి త్వరలో తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# కుషాయిగూడ బస్ స్టాప్ పరిరక్షణ కోసం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ మహా ధర్నా

## -- అధికారుల హామీతో తాత్కాలికంగా విరమణ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్,. చక్రపాణి గౌడ్..

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కప్రా సర్కిల్ కుషాయిగూడ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ పోలీసుల ఏర్పాటు చేసిన బారికేడ్ల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కుషాయిగూడ బస్ స్టాప్ భవిష్యత్తుపై ఏర్పడిన అనిశ్చితి, అలాగే అక్రమ చలాన్ల పేరుతో ప్రజలు, వర్తకులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నిరసిస్తూ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద మహా ధర్నా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, వర్తకులు, వ్యాపారులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ట్రాఫిక్ పోలీసుల చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో పాల్గొన్న ప్రజలు కుషాయిగూడ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను వెంటనే తొలగించాలని, అక్రమ చలాన్ల విధానాన్ని నిలిపివేయాలని, అలాగే గతంలో నిలిపివేయబడిన 3ఖ మరియు 17 బస్సు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించి, కుషాయిగూడ ప్రజలకు పూర్తి స్థాయిలో రవాణా సౌకర్యాలు



కల్పించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ధర్నా జరుగుతున్న సమయంలో లా అండ్ ఆర్డర్ సీఐ భాస్కర్ రెడ్డి మరియు ట్రాఫిక్ సీఐ మల్లేష్ సంఘటన స్థలానికి చేరుకుని అసోసియేషన్ ప్రతినిధులతో చర్చించారు. ప్రజలు లేవనెత్తిన సమస్యలను పూర్తిగా పరిశీలించి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన హామీని గౌరవిస్తూ, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తాత్కాలికంగా ధర్నాను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. అయితే, హామీ మేరకు సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో ప్రజా ఉద్యమాలు చేపట్టేందుకు వెనుకాడబోమని అసోసియేషన్ స్పష్టం చేసింది. కుషాయిగూడ ప్రజల హక్కులు, బస్ స్టాప్ పరిరక్షణ మరియు మెరుగైన రవాణా సౌకర్యాల కోసం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తన పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తుందని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు చక్రపాణి గౌడ్ తెలిపారు.

# తల్లిపాలే బిడ్డకు తొలి రక్షణ ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే తొలి రక్షణ కవచమని, బలమైన భవిష్యత్తుకు అవే పునాదిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి తల్లి పాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి తల్లి ప్రసవించిన గంటలోపే శిశువుకుఎ తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సురక్షితమైనవి, స్వచ్ఛమైనవి, సంపూర్ణ పోషక విలువలు కలిగినవని తెలిపారు. ప్రతి బిడ్డకు కనీసం ఆరు నెలల పాటు పూర్తిగా తల్లిపాలు మాత్రమే అందించాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు ఏడాది వరకు తల్లిపాలు కొనసాగించాలని సూచించారు. తల్లులు పోషకాహారం తీసుకోవడం ద్వారా శిశువులకు నాణ్యమైన పాలు అందుతాయని, దీంతో పిల్లలు ఆరోగ్యంగా, దృఢంగా ఎదుగుతారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తల్లుల్లో విస్తృతంగా అవగాహన కల్పించి ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో ప్రజలందరూ భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, డీసీహెచ్‌ఎస్ శివదయాల్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఏఎంఓ రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గణేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# స్వాతంత్ర్య వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

## అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఆగస్టు 15న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. వేదిక, అతిథుల సీటింగ్, తాగునీటి సౌకర్యం, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాల్లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా సమగ్ర జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని జిల్లా ప్రణాళికాధికారికి సూచించారు. ప్రోటోకాల్ నిబంధనలను పాటిస్తూ ప్రజాప్రతినిధులు, విశిష్ట అతిథులకు ఆహ్వానాలు పంపాలని తెలిపారు. దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులతో నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రశంసా పత్రాల ప్రదానానికి శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల వివరాలతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్వో అంబాదాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లయిన లోన్లు ఇవ్వని ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజు..




**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్.** నారాయణఖేడ్ మండలానికి చెందిన దాదాపు 60 మంది నిరుపేద గిరిజన లబ్ధిదారులకు 2022లో ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను వెంటనే గ్రౌండింగ్ చేసి న్యాయం చేయాలని సోమవారం సబ్ కలెక్టర్ ఉమా హారతికి గారకి లబ్ధిదారులతో కలసి వినతి పత్రం అందజేశారు. హామీల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల వరకి హామీలు ఇస్తూ తమ ఓట్లు దండుకుంటున్నారని తమకు న్యాయం చేయడం లేదని మండిపడ్డారు. తమకు న్యాయం చేయకపోతే భవిష్యత్తులో ధర్నాలు రాస్తారోకలు నిర్వహిస్తామని హెచ్చరించారు అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షల రూపాయలు చేవెళ్ల డిక్లరేషన్లు హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు 12 పైసలు అందలేదు కానీ 2022లో మంజూరైనటువంటి ఎస్టి కార్పొరేషన్ లబ్ధిదారులకు న్యాయం చేసే విధంగా ఎమ్మెల్యే కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్టి తాండ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, శేరి తండా మాజీ సర్పంచ్ శంకర్ బాబు సింగ్, సురేష్ మోహన్, రాజు నాయక్, గమ్యా నాయక్,జీవన్, కిషన్ నాయక్, బన్సీలాల్, రాంసింగ్,నందు సీతారాం విద్యనాథ్ ఆనంద్,నందు గోపి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు కార్యాచరణ

## అర్హులందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డులు
## అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు
## త్వరలో అన్ని నియోజకవర్గాల్లో కమిటీలు
## టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కార్యవర్గంలో తీర్మానాలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు వచ్చేవరకు నిరంతరం పోరాటం కొనసాగించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే- ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ తీర్మానించింది. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన సదాశివపేట లో సోమవారం జిల్లా కార్యవర్గ తొలి సమావేశం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించారు. అంతేకాకుండా వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించారు. ఇంటి స్థలం, హెల్త్ కార్డు, యూనియన్ భవనం గురించి అధికారులను ప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రాలను సమర్పించాలని తీర్మానించినట్టు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ప్రకటించారు. సంగారెడ్డి తో పాటు , జహీరాబాద్, సదాశివపేట నారాయణఖేడ్ జోగిపేట పటాన్చెరు నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. హత్నూర లో కూడా త్వరలో కమిటీ వేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలని సమావేశం నిర్ణయించింది. మిగిలిన జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. కేబుల్ టీవీ జర్నలిస్టులకు తక్షణమే ఒక యూనిట్ అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. క్రమశిక్షణ రాహిత్యాన్ని సహించేది లేదని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా ఇతరులను కలుపుకొని పోవాలని సూచించారు. మన ఐక్యతే మన విజయానికి సూత్రం అని చెప్పారు. జర్నలిస్టుల హక్కులను సాధించడానికి రాజీ లేని పోరాటం శరణ్యమని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఈ సందర్భంగా అన్నారు. ఈ విషయంలో జర్నలిస్టులు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐక్య ఉద్యమాల ద్వారానే జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, వికాసం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. నాటి నుంచి నేటి వరకు జర్నలిస్టుల పక్షాన నికార్సుగా నిలబడి కొట్లాడుతున్న సంఘం గా టీయూడబ్ల్యూజే-ఐజే యు నిలుస్తుందని చెప్పారు. సంగారెడ్డిలో జిల్లా మహాసభను రాష్ట్రస్థాయిలో విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ కష్టపడితే ఏదో ఒక రోజు కచ్చితంగా గుర్తింపు వస్తుందని తెలిపారు. తన అనుభవాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. జిల్లా కోశాధికారి అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, కోశాధికారి శ్రీధర్ జైన్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్ధిక్ ,ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌహాన్, ఉపాధ్యక్షుడు నజీర్, కోశాధికారి లక్ష్మణ్, రాష్ట్ర నాయకుడు బాసిత్, ఐజేయూ సభ్యుడు సిద్ధన్న పాటిల్, సదాశివపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హాజీ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మతీన్, సత్యనారాయణ రెడ్డి, కిషోర్ మల్లేశం, సంయుక్త కార్యదర్శులు ఉల్లిగడ్డల శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, సుమన్ తో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీలు విల్సన్ ,ఆంజనేయులు ఉల్వాల రాజు, సదాశివపేట జర్నలిస్టులు నరేష్ , విశ్వనాథ్ జయ రాములు, లింగం, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజావాణి ఫిర్యాదుల్లో జాప్యం వద్దు

## బాధితులకు సత్వర న్యాయం చేయాలి: అదనపు జిల్లా అదనపు ఎస్పీ.విక్రాంత్ కుమార్ సింగ్

**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** ప్రజావాణిలో వచ్చే ప్రతి ఫిర్యాదుపై జాప్యం లేకుండా చట్టబద్ధంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి ఒక్కో అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సమర్పించారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, వినతిదారులకు వారి ఫిర్యాదు పురోగతిపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా పోలీసు శాఖపై విశ్వాసం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. బాధితులకు వేగంగా న్యాయం చేయడం, నాణ్యమైన పోలీసు సేవలు అందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించడం జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు ఎలాంటి భయం, సంకోచం లేకుండా తమ సమస్యలతో పోలీసులను సంప్రదించాలని, ప్రతి ఫిర్యాదును చట్టపరంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# నాగారం లోని దయారా కుంటా సుందరీకరణ కై టీఆర్పి నాయకులు గంద్ర కమలాకర్ వినతి..



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ వాణి మేడంకి నాగారం--దమ్మాయిగూడ ప్రధాన రహదారిని వెంటనే బాగు చేయాలని, ముఖ్యంగా నాగారం డివిజన్ లో నీ అతి ప్రధానమైన దాయరకుంట చెరువును సుందరీకరించాలని, నాగారంలోని ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యక్షంగా పర్యటించాలని టి ఆర్ పి నాయకులు గంద్ర కమలాకర్ ఘాట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి కి వినతి పత్రాలు అందజేశారు. ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది తెలిపారు. లిప్రజల పక్షాన... ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. అని -- లిగంద్ర కమలాకర్ పటేల్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ. మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ యువ నాయకులు సాయి కిరణ్ అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై తక్షణ చర్యలు

### ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు.
### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** ప్రజావాణిలో వచ్చే ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్లు వినతులను స్వీకరించారు.ప్రజావాణిలో మొత్తం 57 దరఖాస్తులు అందాయి. వాటిలో భూ భారతి-14, పెన్షన్లకు సంబంధించినవి-7, గృహ నిర్మాణానికి సంబంధించినవి-6, ఇతర సమస్యలకు సంబంధించినవి-30 ఉన్నాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# స్త్రీ నిధి రుణాల్లో రూ.18 లక్షల అక్రమాలు!

### వివోఏ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు మహిళల ఫిర్యాదు



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ ప్రతినిధి:-** టేక్మల్ మండలం టేక్మల్ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు స్త్రీ నిధి రుణాల పేరుతో సుమారు రూ.18 లక్షల మేర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినతిపత్రం సమర్పించారు. తమకు తెలియకుండా తమ పేర్లపై రుణాలు మంజూరు చేసి, నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కనకదుర్గ, మహేశ్వరి, మల్లేశ్వరి, మల్లికార్జున, నల్లపోచమ్మ, సంతోషిమాత, వీరహనుమాన్, విజయలక్ష్మి తదితర మహిళా సంఘాల సభ్యుల పేర్లపై 2023లో వారి ప్రమేయం లేకుండానే స్త్రీ నిధి రుణాలు తీసుకున్నట్లు ఇటీవల తెలిసిందని తెలిపారు. తమకు చదువు రాకపోవడాన్ని ఆసరాగా చేసుకుని తీర్మానాలు రూపొందించి, సంతకాలను ఫోర్జరీ చేసి రుణాలు పొందినట్లు ఆరోపించారు.స్త్రీ నిధి రుణాలతో పాటు సిఐఎఫ్, వెలుగు గ్రామ సంఘాల నిధులు కలిపి సుమారు రూ.18 లక్షల మేర అక్రమాలు జరిగినట్లు బాధితులు పేర్కొన్నారు. బురుజుకింది ఇందిర, సాదు పోచమ్మ, సాదు సునంద, గంగమ్మ, కుర్మ మానెమ్మ, కుర్మ పోచమ్మ, గొల్ల సాయమ్మ, సొంగ గంగమ్మతో పాటు పలువురు మహిళలు బాధితులుగా ఉన్నట్లు తెలిపారు. ఈ అవకతవకలకు గ్రామ వివోఏ ఆంజనేయులు బాధ్యుడని ఆరోపించిన మహిళలు, సంబంధిత మహిళా సంఘాల బ్యాంకు ఖాతాల లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. తమకు జరిగిన ఆర్థిక నష్టాన్ని భర్తీ చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఫార్మ్ ల్యాండ్ పేరుతో ప్లాట్ల అమ్మకాలు
# అర్వింద్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ పై ఆరోపణలు



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** నారాయణఖేడ్ మండలం పైడిపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో,నాగల్ గిద్ద మండలంలో అరవింద్ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ ఫార్మ్ ల్యాండ్ పేరుతో బహిరంగంగా ప్లాట్లను విక్రయిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. గ్రామ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్లాట్ల విక్రయాలు కొనసాగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే భూములను ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేయాలంటే తప్పనిసరిగా డిటిసిపి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. సరైన అనుమతులు లేకుండా వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించడం చట్ట విరుద్ధమని నిపుణులు చెబుతున్నారు. అర్వింద్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్టుల పేరుతో భూములను చిన్న చిన్న భాగాలుగా విభజించి నారాయణఖేడ్, నాగల్గిద్ద మండలాలలో విక్రయాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అందువల్ల ప్రజలు భూములు కొనుగోలు చేసే ముందు డిటిసిపి అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని సూచిస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మెదక్ టూరిస్ట్ హబ్‌కు పటిష్ట ప్రణాళిక జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** మెదక్ జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్వీ కన్సల్టెంట్ ప్రతినిధులు నందన, టూరిజం డీఈ శ్రీశైలం, ఈడీఎం సందీప్, డీపీఆర్వో రామచంద్రరాజు తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆర్వీ కన్సల్టెంట్ ప్రతినిధులు, పర్యాటక శాఖ అధికారులు మెదక్ ఖిల్లా, పోచారం అభయారణ్యాన్ని సందర్శించి అక్కడి పర్యాటక అవకాశాలను పరిశీలించారు.జిల్లాలో ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యావరణ పరంగా విశేష ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలు ఉండటం మెదక్‌కు ప్రత్యేకతగా నిలుస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మెదక్‌ను టూరిస్ట్ హబ్‌గా అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.ఈసమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జీవ వైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత

### - విదేశీ కలుపు మొక్కల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి:-** జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల నిర్మూలనలో అధికారులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో ఈకో ఫాన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల గుర్తింపు, అవగాహన, నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో పెరిగిన విదేశీ కలుపు మొక్కలను అధికారులు, సిబ్బందితో కలిసి తొలగించారు. అనంతరం విదేశీ కలుపు మొక్కల నిర్మూలనకు మద్దతుగా ఈకో ఫాన్ సొసైటీ రూపొందించిన “థంబ్స్ డౌన్” సంకేతాన్ని ప్రదర్శించారు. ఇది విదేశీ దురాక్రమణ మొక్కల వ్యాప్తిని అరికట్టి స్థానిక జీవవైవిధ్యాన్ని కాపాడాలనే సంకల్పానికి ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా ఈకో ఫాన్ సొసైటీ ముఖ్య కార్యనిర్వాహక అధికారి మెట్టు సాయి సంపత్ మాట్లాడుతూ..విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలు వ్యవసాయ దిగుబడులు తగ్గించడం, సాగుభూములను ఆక్రమించడం, చెరువులు, కుంటలు, కాలువలను దిగ్బంధించడం, అడవుల్లో స్థానిక వృక్షజాతులను అణచివేయడం, జీవవైవిధ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కార్చిచ్చుల ప్రమాదాన్ని పెంచుతున్నాయని తెలిపారు. వీటి నిర్మూలనకు ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర సమన్వయకర్త తలారి విక్రమ్ మాట్లాడుతూ.. తెలంగాణలో విస్తరిస్తున్న విదేశీ దురాక్రమణ కలుపు మొక్కలను ప్రారంభ దశలోనే గుర్తించి తొలగిస్తే వాటి వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చున్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలని సూచించారు.ఈకో ఫాన్ సొసైటీ చేపడుతున్న ఈ వినూత్న కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రతిమా సింగ్ అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను విదేశీ దురాక్రమణ కలుపు మొక్కల రహితంగా ఉంచేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమం ముగింపులో జీవవైవిధ్య పరిరక్షణ సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరవేస్తూ విదేశీ కలుపు మొక్కల నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తామని పాల్గొన్న వారంతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, కలెక్టరేట్‌లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగేళ్లయిన పర్మిషన్లు లేవు..
# బడా బాబులకు చట్టాలు చుట్టాలా..

### అధికారుల పర్యవేక్షణ లోపంతో ఫార్మ్ ల్యాండ్ యజమానుల ఇష్టారాజ్యం...



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్...** పర్మిషన్ లేకుండా సాధారణ జనాలు ఒక ఇల్లు కట్టుకుంటే చుక్కలు చూపించే అధికారులు నారాయణఖేడ్ నియోజకవర్గ నాగల్ గిద్ద మండలంలోని ముక్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన మన ఊరు డిటిసిపి పేరుతో నిర్వహిస్తున్న లేఔట్ అక్రమాలకు చెక్ పెట్టడం లేదు. మన ఊరు పేరుతో డిటిసిపి 300 ఎకరాల వరకు లేఔట్ పర్మిషన్ ఉందని అని చెప్పి గత నాలుగు సంవత్సరాల నుండి టెక్నికల్ పర్మిషన్లతోనే మాత్రవే అమ్మకాలు జరుపుకున్నారు. ప్రాజెక్టు ప్రారంభించిన రెండు సంవత్సరాల్లోనే పర్మినెంట్ పర్మిషన్ తెచ్చుకోవాల్సి ఉన్న సదరు యజమాని ఇప్పటివరకు పర్మిషన్ తెచ్చుకో పోగా దాదాపు అమ్మకాలన్నీ పూర్తి చేశారు. దీనికి తోడు గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10% భూమిలో ఎటువంటి డెవలప్మెంట్ ఆక్టివిటీస్ నిర్వహించకపోగా పర్మిషన్లు లేకుండా భారీ పక్కా నిర్మాణాలు చేపడుతున్నారు. 300 ఎకరాలకు డిటిసిపీ అనుమతులు ఉన్నాయని కొనుగోలు దారులకు మాయమాటలతో,ప్రతీ ఆదివారం వంటవార్పులతో మోసం చేస్తున్న నీమ్స్ బోరో కంపెనీ ఆధ్వర్యంలో నాగిలిగిద్ద మండలం ముక్టపూర్ వద్ద ఏర్పాటు చేసిన మనఊరు వెంచర్ టెక్నీకల్ లే అవుట్ మాత్రమే అని మండల ఎంపిడిఓ మహేష్ కులకర్ణి అన్నారు.మనఊరు వెంచర్ కు 300 ల ఎకరాల మెగా డిటిసిపి అనుమతులు ఉన్నాయని,గ్రామ పంచాయతీకి 10% భూమి కేటాయించామని,వెంచర్ లో పంచాయత్ రాజ్ చట్టం ప్రకారం పనులు జరుగుతున్నాయని చెబుతున్న యాజమాన్యం వాస్తవానికి మాత్రం అవి జరగడం లేవు.వందల ఎకరాలలో వెంచర్ అంటూ,అన్ని శాఖల అనుమతులు ఉన్నాయని చెబుతున్న మనఊరు వెంచర్ గురించి ఎంపిడిఓకు వివరాలు అడుగగా..వెంచర్ కు 47 ఎకరాలాలలో టెక్నీకల్ లే అవుట్ అనుమతులు మాత్రమే ఉన్నాయని, ఈ అనుమతులు పొంది ప్లాట్లను విక్రయించేవారు 2 ఏళ్లలోపు పూర్తిస్థాయి డిటిసిపి అనుమతులు తీసుకోవాలి అన్నారు. మనఊరు వెంచర్ నిర్వాహకులు 4 ఏళ్ళు అవుతున్న పూర్తిస్థాయి అనుమతులు పొందలేరు అన్నారు.లే అవుట్ వేసేవారు నిబంధనల ప్రకారం మొత్తం విస్తీర్ణంలో 10% భూమిని పార్కులు, క్రీడాప్రాంగాణాలు వంటి బహిరంగ ప్రదేశం కోసం గ్రామ పంచాయతీకి కేటాయించాలి అన్నారు. మనఊరు యాజమాన్యం 10% కేటాయించిన మురికి కాలువల నిర్మాణం,ప్రతీ ఇంటికి మంచినీటి పైపు లైన్ వేయలేదని,మంచినీటి ట్యాంకును కూడ నిర్మించలేదని అదే విధంగా వెంచర్ లోని నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవు అన్నారు.మౌలిక సదుపాయాలు కల్పించని,4 ఏళు ్ళ అవుతున్న పూర్తిస్థాయి వెంచర్ అనుమతులు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న మనఊరు వెంచర్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేస్తామన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకై. వర్కర్స్, ఎంప్లాయ్ యూనియన్ సిఐటియు పోరాటం..




**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎం ఎం సి) పరిధిలో రాత్రింబవళ్ళు శ్రమిస్తూ ప్రజారోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికులకు చెల్లించాల్సిన హక్కులు, సెలవులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ మేరకు యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శ్రీనివాస్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ... కార్మికుల సంక్షేమానికి సంబంధించి జీవో ప్రకారం రావాల్సిన హక్కులను అధికారులు నిర్లక్ష్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఆర్టీ నెం. 4459ను మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలో వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కేటగిరీ పద్ధతిలో వేతనాలు చెల్లించాలి. వారికీ అవసరమైన నాణ్యమైన చీపుర్లు, పనిముట్లు తక్షణమే అందజేయాలి అని కోరారు.కార్మికులకు 15 రోజుల సాధారణ సెలవులు (సి ఎల్), వారానికి 1 రోజు వారపు సెలవు ,జాతీయ మరియు రాష్ట్ర పండుగ సెలవులను కూడా అమలు చెయ్యాలి డిమాండ్ చేశారు.మహిళా కార్మికులకు 120 రోజుల ప్రసూతి సెలవులను, విధులు నిర్వహిస్తూ మరణించిన కార్మికులకు దహన సంస్కారాల కోసం రూ.30,000 తక్షణ ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేయండి.దమ్మాయిగూడ, పీర్జాదిగూడ మున్సిపల్ సర్కిళ్ల పరిధిలో పనిచేస్తున్న కొంతమంది కార్మికులకు ఈ ఎస్ ఐ/పి ఎఫ్ కటింగ్ చేయడం లేదు. వారికి వెంటనే ఈ ఎస్ ఐ మరియు పి ఎఫ్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న ఈ న్యాయమైన సమస్యలను కమిషనర్ తక్షణమే పరిశీలించి, పరిష్కరించాలని, లేనిపక్షంలో కార్మికుల హక్కుల సాధనకై ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే ఉన్నికృష్ణ ఘట్కేసర్ సిఐటియు కార్యదర్శి చింతల యాదయ్య మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే నాగరాజు పాల్గొన్నారు.

# ఉపాధి కాపాడాలి.. ఫ్యాక్టరీ ఉత్పత్తులు పునరుద్ధరించాలి

## శివంపేట బీర్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు జుఖుఖ వినతిపత్రం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ఆగస్టు/ 3**సంగారెడ్డి జిల్లాలోని శివంపేట మండలంలోని బీర్ ఫ్యాక్టరీలో గత వారం రోజులుగా ఉత్పత్తులు నిలిచిపోవడంతో వందలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటూ, కార్మికుల జీవనోపాధిని పరిరక్షించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందికంపెనీపై వచ్చిన కాలుష్య ఆరోపణలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నివేదికను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాలుష్యం జరిగినట్లు శాస్త్రీయంగా నిరూపితమైతే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, కానీ వాస్తవాలు తేలకముందే పరిశ్రమ ఉత్పత్తులను నిలిపివేయడం వల్ల వందలాది మంది కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. కార్మికుల ఉపాధికి ఎలాంటి భంగం కలగకుండా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ డ్యూటీలు, ఉద్యోగ భద్రత, తగిన పని దినాలు కల్పించాలని, పరిశ్రమను పూర్తి స్థాయిలో తిరిగి ప్రారంభించేలా ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. శివంపేట ప్రాంత ప్రజల ఉపాధికి ఈ పరిశ్రమ కీలకమని, పర్యావరణ పరిరక్షణతో పాటు కార్మికుల జీవనోపాధికి కూడా సమాన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం ఉపాధ్యక్షులు పి బాగారెడ్డి నాయకులు ప్రసన్న రావు, సురేష్, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి చంద్రయ్య శీను యశోద సుమిత్ర రాములు విట్టల్ మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడ లో పలు ప్రధాన సమస్యలపై బీజేపీ నరేష్ పటేల్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం..



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ దమ్మైగూడ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో దమ్మాయిగూడ లో పలు సమస్యలపై ప్రజా వాణి లో కలెక్టర్ కి బిజెపి పార్టీ వినతి పత్రం తేదీ 23-07-2026 సోమవారం అందించారు. భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశంలో దమ్మాయిగూడ డివిజన్ లోని ముఖ్య సమస్యల పైన చేసిన రాజకీయ తీర్మానం మేరకు, సోమవారం కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో దమ్మాయిగూడ ప్రజల తరపున వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.

**ప్రధాన డిమాండ్లు:**

– దమ్మాయిగూడ నుండి నాగారం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిన్నందున తక్షణమే మరమ్మత్తులు చేపట్టి, నూతన రహదారి నిర్మాణం చేయాలని కోరడం జరిగింది.– దమ్మాయిగూడలో ప్రభుత్వ స్మశాన వాటిక లేకపోవడం వల్ల అంత్యక్రియల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి తగిన స్థలాన్ని కేటాయించి ప్రభుత్వ స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:** దమ్మాయిగూడ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ దమ్మాయిగూడ ఇంచార్జ్ సురేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొగరం వెంకన్న జిల్లా ఆఫీస్ సెక్రటరీ గాలి సంపత్ యాదవ్ జిల్లా నాయకులు రవీందర్ గౌడ్ ఐటీ సెల్ శేఖర్ చారి జిల్లా జనరల్ సెక్రటరీ (మహిళా మోర్చా) సుజాత నాయక్ దమ్మాయిగూడ జనరల్ సెక్రటరీ శ్రీ కృష్ణ అన్నగారు వైస్ ప్రెసిడెంట్ ధర్మేందర్ సురేందర్ రెడ్డి, చక్రపాణి, రాయుడు, శివకుమార్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్లకు 5 నెలల అద్దె బకాయిలు వెంటనే విడుదల చేయాలి!

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ), మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. ఉన్నికృష్ణన్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు గత 5 నెలలుగా అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో కేంద్రాల నిర్వహణ తీవ్ర ఇబ్బందులకు గురవుతోందన్నారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో పాటు గ్యాస్ బిల్లులు, కూరగాయల బిల్లులు కూడా చెల్లించకపోవడం వల్ల అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై తీవ్ర ప్రభావం పడుతోందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ బకాయిలన్నింటినీ విడుదల చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా జిల్లాలో పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇప్పటికీ అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వైద్య చికిత్సకు అవసరమైన నిధులు లేక, వృద్ధాప్యంలో అనేక కష్టాలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలంటే ఉద్యోగుల సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న అద్దెలు, వేతనాలు, గ్యాస్ బిల్లులు, కూరగాయల బిల్లులను వెంటనే విడుదల చేసి అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని యూనియన్ విజ్ఞప్తి చేసింది.మూడు చింతలపల్లి మున్సిపల్ కార్మికులకు 2 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి-- ఎన్. శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఁ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ), మేడ్చల్--మల్కాజిగిరి జిల్లామూడు చింతలపల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులతో పాటు ఇతర మున్సిపల్ కార్మికులకు గత రెండు నెలలుగా



వేతనాలు చెల్లించకపోవడం పట్ల తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఁ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ), మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు.అనంతరం యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజారోగ్యం, పారిశుధ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న మున్సిపల్ కార్మికులు ప్రతిరోజూ నిరంతరాయంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వారికి సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం కార్మిక చట్టాలకు, మానవీయ విలువలకు విరుద్ధమని అన్నారు.రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ఇళ్ల అద్దెలు, నిత్యావసర వస్తువుల కొనుగోలు, పిల్లల విద్యా ఖర్చులు, వైద్య అవసరాలు తీర్చలేని దుస్థితి నెలకొనడంతో పాటు, అధిక వడ్డీకి అప్పులు చేసి జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కార్మికులకు రోజుకు ఎనిమిది గంటల పని విధానం, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, సేఫ్టీ సామగ్రి, యూనిఫారాలు తదితర సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత యాజమాన్యంపై ఉందన్నారు. అదేవిధంగా కార్మికుల జీతాల నుంచి ఈఎస్ఐ, పీఎఫ్ నిధులు కోత విధిస్తున్నప్పటికీ, వారికి ఈఎస్ఐ కార్డులు, పీఎఫ్ స్లిప్పులు అందించడం లేదని ఆరోపించారు.అందువల్ల మూడు చింతలపల్లి మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత ఆర్థిక అధికార యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకుని పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇకపై ప్రతి నెల 1వ తేదీ నుంచి 5వ తేదీలోపు కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమయ్యేలా శాశ్వత వ్యవస్థను అమలు చేయాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, వారి జీవన భద్రతకు భరోసా కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం, సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఁ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ), మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.ఎన్. శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఁ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ప్రజావాణి లో వినతి పత్రం అందించారు.

# పరిశుద్య కార్మికుల హక్కులకై ఎంఎంసి ప్రజావాణిలో వినతిబి ఇచ్చినా తుడుం శ్రీనివాస్..



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ కీసర డివిజన్-1 పారిశుధ్య కార్మికుల పిఎఫ్/ఈ ఎస్ ఐ బకాయిలు వెంటనే జమ చేయాలి, వారానికి ఒక రోజు సెలవు ఇవ్వాలని ప్రజావాణి లో ఎంఎంసి కమిషనర్ ని కీసర మండల సమాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ కోరారు. కీసర సర్కిల్-1, కీసర డివిజన్-1 పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతాల నుండి గత రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ నుండి దమ్మాయిగూడ పురపాలక సంఘం లో మర్జ్ చేసినప్పుడు పిఎఫ్ ఈఎస్ఐ డెడక్షన్లు జరుగుతున్నప్పటికీ, ఆ మొత్తాలు వారి ఖాతాల్లో జమ కాలేదన్న అంశంపై తక్షణ విచారణ, కార్మికుల హక్కులకు సంబంధించిన ఈ బకాయిలను వెంటనే వారి అకౌంట్లలో జమ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా, పారిశుధ్య కార్మికులకు పిఎఫ్,ఈఎస్ఐ క్లెయిమ్ విధానాలు, ఆసుపత్రి సేవలు, అవసరమైన దస్తావేజులు, లాభాల వినియోగం వంటి అంశాలపై పూర్తి అవగాహన లేదు. కాబట్టి సంబంధిత అధికారులు, స్థానిక ఆరోగ్య అధికారులు లేదా ఈ ఎస్ ఐ ప్రతినిధులతో అవగాహన శిబిరం నిర్వహించి, కార్మికులకు స్పష్టమైన మార్గదర్శకత ఇవ్వాలి. తెలంగాణ కోడ్ ఆన్ వేజెస్ రూల్స్, 2021 ప్రకారం ప్రతి ఉద్యోగికి వారానికి ఒక రోజు విశ్రాంతి ఇవ్వాల్సిన నిబంధన ఉంది కాబట్టి పారిశుధ్య కార్మికులకు కూడా వారానికి కనీసం ఒక రోజు సెలవు తప్పనిసరిగా అమలు చేయాలని,పని ఒత్తిడి తగ్గి, ఆరోగ్యం మరియు కుటుంబ జీవితం పరిరక్షణ పొందేలా ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని కోరడం జరిగింది.

# కీసర లో జయభేరి ఆటోమోటివ్స్ కీసర బ్రాంచ్‌లో బ్రెజ్జా మోడల్ ప్రారంభోత్సవం లో వజ్రేష్ యాదవ్..



**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర సర్కిల్ మల్కాజ్గిరి కార్పొరేషన్ కీసర డివిజన్ పరిధిలోని జయభేరి ఆటోమోటివ్స్ కీసర బ్రాంచ్లో నూతన మారుతి సుజుకి బ్రెజ్జా మోడల్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై నూతన మోడల్‌ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులకు అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలు, మెరుగైన పనితీరుతో కూడిన వాహనాలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. జయభేరి ఆటోమోటివ్స్ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు 6 సామాజిక సంకల్ప సభను విజయవంతం చేయండి: నెమలికొండ వేణుమాధవ్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న సామాజిక సంకల్ప సభ" వాల్ పోస్టర్‌ను సోమవారం జహీరాబాద్ పట్టణంలోని అధితి హోటల్‌లో ఆవిష్కరించారు అనంతరం తెలంగాణ రక్షణ సేన జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ నెమలికొండ వేణుమాధవ్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం సాధన, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణే తెలంగాణ రక్షణ సేన ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆగస్టు 6న జరిగే సామాజిక సంకల్ప సభకు జహీరాబాద్ పార్లమెంట్ పరిధి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుజహీరాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలనుపరిష్కరించడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విఫలమయ్యాయని, ప్రజల సమస్యలపై రాజకీయ డ్రామాలు చేయడం మినహా చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. జహీరాబాద్ అభివృద్ధికి అత్యంత కీలకమైన హైస్పీడ్ రైలు ప్రాజెక్టు సాధన కోసం ప్రజలంతా పార్టీలకు అతీతంగా ఉద్యమించాలని కోరారు.తెలంగాణ రక్షణ సేనను త్వరలో గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తామని, అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని వేణుమాధవ్ తెలిపారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రక్షణ సేన ముందుకు సాగుతోందని, సామాజిక న్యాయ సాధనే పార్టీ ప్రధాన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శివకుమార్ పాటిల్, సిరాజ్, మన్సూర్ పటేల్, శంకర్ నాయక్, బి. శ్రీనివాస్, బెస్త రాము, బసవరాజ్, ప్రభాకర్ రెడ్డి, సంపత్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులుఅభిమానులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రంగా శ్రీనివాస్ గౌడ్ నియమాపకం



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.....** ఓబీసీ మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ గా రంగా శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సోమవారం ఓబీసీ మోర్చా సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇన్చార్జి నందనం దివాకర్, ఓ బీసీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జెకె శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు అనంతరం నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా రంగ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఓబీసీ మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు పార్టీలో ఉన్న వివిధ శాఖల నాయకులని కలుపుకొని పోతానని తెలిపారు సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇన్చార్జి నందనం దివాకర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు,

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794